
## అడల్ట్స్ ఓన్లీ!



ప్రేమంటే?

ఈ ప్రశ్నకు సమాధానం ఎప్పట్నుంచి వెదుకుతున్నానో నాకు గుర్తులేదు. కానీ ఈ ప్రశ్న మాత్రం చాలా ఏళ్లుగా నన్ను వేధిస్తోంది. ప్రేమంటే ఏమిటి?

దాని రంగు, రుచి, వాసన ఎలా వుంటాయి? కనీసం ప్రేమ అన్న ఆ రెండక్షరాలకు అర్థం ఏంటి?

టీవీలో, సినిమాల్లో, పుస్తకాల్లో ఎక్కడ చూసినా ఈ పదాన్ని ఎడాపెడా వాడేస్తుంటారు. మరి ఇంత విరివిగా వాడబడ్తోన్న పదం యొక్క ప్రాముఖ్యత నాకు అర్థం కాకపోవడం బహుశా ఒకవిధంగా నాలో లోపమేమో?

అందుకే ప్రేమంటే ఏమిటో తెల్సుకుని తీరాలన్న జిజ్ఞాస ఎక్కువైంది. యుక్తవయసు వచ్చాకయితే ఈ ఆసక్తి మరీ పెరిగిపోయింది.

ఇరవై ఏళ్ల దాటినా నాకింకా జ్ఞానోదయం కలుగలేదు. ఆ ఘడియ ఎప్పుడొస్తుందో ఏంటో?

ఓ రహస్యం చెప్పనా? ఓణీలు వేయడం మొదలెట్టిన దగ్గర్నుంచీ చీరలు కట్టి ప్రస్తుతం ఆఫీసుకు పోతున్నంతవరకూ నాతో 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని ఎవరంటారా అని ఎదురు చూస్తున్నాను. ఏదీ?

రోడ్డుమీద గుడ్లప్పగించి చూసే జులాయి వెధవలు, లైనువేసి అనవసరంగా వాగే రోమియోలు తప్ప 'ఐ లవ్ యు' అని ధైర్యంగా చెప్పగల ధీశాలులెవ్వరూ తటస్థపడలేదు. ఈ జన్మకింతేనేమో?

ప్రేమకర్థం తెలీకుండానే, ప్రేమించకుండానే, ప్రేమించబడకుండానే నోర్మూసుకుని పెద్దలు కుదిర్చిన సంబంధాన్ని చేసుకోవడం బెటరేమో?

పెళ్లి తరువాత ప్రేమా? ఏమో? ఆ వచ్చే మహానుభావునికి ప్రేమంటే ఏంటో తెలీనక్కర్లా? తెలీకపోతే?


పెళ్లి తర్వాత రాజీపడాలేతప్ప ప్రేమకు తావులేదని విన్నాను. మరి పెళ్లయిన భర్తలు భార్యలతో 'ఐ లవ్ యు' అంటారా అని సందేహం.

నేను ఈవిధంగా మదన పడుతున్న సందర్భంలో సరిగ్గా వెదకబోయిన తీగలా తారసపడ్డాడు అతను.

మార్కెటింగ్ సెక్షన్లో పనిచేస్తున్న నేను వివిధ రకాల క్లయింట్స్‌తో డీల్ చేయడం మామూలే. కానీ కొత్తగా పని మొదలుపెట్టినందువల్ల నాకింకా పెద్దగా అనుభవంలేదు. అందరితోనూ నవ్వుతూ స్నేహంగా మాట్లాడడం మాత్రం తెల్సు.

అలాగే నీట్‌గా స్కై-బ్లూ, బ్లాక్ బ్యాగీ వేసుకుని టైతో టిప్‌టాప్‌గా మా ఏజెన్సీలో కంప్యూటర్ ఇన్‌స్టాల్ చేయడానికి వచ్చిన అతనితో మాట్లాడాను. నా మాటల్లో, చేతల్లో అతనికి ఏం కన్పించిందో తెలీదు. నా గురించి నేను అతనికి ఎలాంటి ఇంప్రెషన్ ఇచ్చుకున్నానో తెలీదు. మనిషి మాత్రం మహా ఆకర్షితుడైనట్లన్పించింది. నావైపు చురుకైన కన్నులతో ఏదో పరకాయిస్తున్నట్లుగా ఏదో అంచనా వేస్తున్నట్లుగా చూసాడు. మహా అందగాడు సుమా!


> నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!



# ప్రేమంటే ఇది కాదు

- అర్చనా చౌహాన్

పైగా తన అందమ్మీద పూర్తి నమ్మకం, అవగాహన వున్నాయతనికి. ఆ మాట తీరులోనే తెల్సిపోతుంది. బుగ్గల్లో సొట్టలు కన్పించాలని మాటిమాటికీ నవ్వుతున్నాడు. అలాగని విరగబడి నవ్వడంలేదు. ఎందుకంటే బుగ్గల్లోని సొట్టలు కేవలం చిర్నవ్వు నవ్వినప్పుడే స్పష్టంగా కన్పిస్తున్నాయి. అందుకే పెదవులు విడివడకుండా చాలా సున్నితంగా నవ్వుతున్నాడు. నవ్వే ఆడదాన్ని, ఏడ్చే మగాడ్ని నమ్మకూడదన్నారు. ఆ లెక్కన నవ్వే మగాణ్ణి నమ్మచ్చన్నమాట.



శుద్ధ అబద్ధం. నవ్వినా, ఏడ్చినా అది అతి మోతాదులో వ్యక్తపరిచే వ్యక్తిని ఆడామగా అన్న తేడా లేకుండా నమ్మకూడదంతే. ఆఫ్‌కోర్స్. ఆ సంగతి నాకూ తర్వాత అర్థమైంది.

అతను తన సమ్మోహనమైన చిర్నవ్వుతో నన్ను మాత్రమే కాకుండా మా బాస్‌ని ఆకట్టుకున్నాడు. ఎట్టకేలకు కంప్యూటర్ ఇన్‌స్టాల్ చేయవచ్చని కంప్యూటర్లలో ఏమాత్రం నమ్మకంగానీ, అనుభవంగానీ లేని మా బాస్ వొప్పుకున్నాడు.

అతను నా వద్దకి వచ్చి ''అంతా మీవల్లే సుమా'' అన్నాడు.

''నేనేం చేసాను?''

''మీరు నన్నింత ఫ్రెండ్లీగా రిసీవ్ చేసుకోబట్టే మీ బాస్‌తో మాట్లాడే ధైర్యం కలిగింది. అసలు లోనికి రాగానే మీలాంటి అందమైన మొహాన్ని చూసి నా మూడ్ హుషారైంది. ఆ హుషారులోనే ఈ బేరాన్ని కుదుర్చుకోగలిగాను. థాంక్యూ! నా కన్నుల్లో కళ్లు పెట్టి అతను మాట్లాడుతుంటే చూపు తిప్పుకోలేక ఆ పొగడ్తకు ఉబ్బి తబ్బిబ్బైపోయి సంభాళించుకోలేకపోయాను.

''మీరు చాలా అందంగా వున్నారు'' అన్నాడు.

అంతే. నేను ఢాం!

''మీరు కూడా'' అని అందామనుకున్నాను. కానీ అమ్మాయిలు అలా అనచ్చోలేదోనని వూరుకున్నాను.

పోతూ పోతూ ''ఇది నా కార్డ్'' అనేసి తన విజిటింగ్ కార్డుని నా చేతిలో పెట్టేసి వెళ్లిపోయాడు.

ఆ రోజంతా అతని చూపునీ, నవ్వునీ మరువలేకపోయాను. ముఖ్యంగా అతని గొంతు... అబ్బ! మనిషెంత బావున్నాడో గొంతు అంతే బావుంది. హస్కీగా, మృదువుగా... ఇంకా ఇంకా సెక్సీగా కామోసు.

మరుసటిరోజు ఫోన్ చేసాడు.

''షర్మిలా! నీకే ఫోన్'' అని రిసెప్షనిష్టు పిలుస్తుంటే ఆశ్చర్యపోతూ వెళ్లాను.

''హలో షర్మిలా!'' ఫోన్‌లో గొంతు మరీ బాగుంది.

ఠక్కున గుర్తుపట్టాను. కానీ నాకెందుకు ఫోన్ చేసాడు?

''మీ ఏజెన్సీలో త్వరలో కంప్యూటర్ ఇన్‌స్టాల్ చేస్తున్నాం. త్వరలోనే నిన్ను మళ్లీ చూస్తాను'' అన్నాడు.

అతని మాట తీరుకి నా గుండె వేగం హెచ్చింది.

వారం తరువాత వచ్చాడు. అతనితోపాటు వచ్చినవాళ్లు కంప్యూటర్ ఇన్‌స్టాల్ చేయడంలో వుంటే ఇతను నాతో బాతాఖానీ వేస్తూ కూర్చున్నాడు. మాటలమధ్య నన్ను ఎన్నిమార్లు పొగిడాడో గుర్తులేదు.

ఆ రోజు రాత్రి ఇంట్లో అంతా భోజనం చేసి టీవీ చూస్తున్నారు. ఇంతలో ఫోన్ మోగింది. ఫోన్‌కి దగ్గరలో ఉన్న నేను తీసాను.

''హలో'' యథాలాపంగా అన్నాను.

''హలోవ్'' ఆ గొంతు వినగానే గుండె గుభిల్లుమంది. కాళ్లు చేతులు ఆడడం మానేసినట్టయింది.

''హలోవ్'' మళ్లీ రెట్టించాడు.

''ఈ నెంబర్ ఎలా తెలిసింది?'' మనసును, గొంతును స్వాధీనంలోకి తెచ్చుకుంటూ అతి కష్టమ్మీద అడిగాను.

నా తడబాటు పసిగట్టి డాడీ వెనక్కి తిరిగి చూసారు. ఆ చూపువల్ల కాస్త అలర్ట్ అయి సాధ్యమైనంత మామూలుగా వుంటానికి ప్రయత్నించాను.

''మనసుంటే మార్గముండకపోదు'' సాగదీసినట్లుగా మాట్లాడుతున్నాడు. ఆ గొంతు చాలా ఇంటిమేట్‌గా అన్పిస్తోంది. ఫోన్‌లో కాకుండా పక్కన కూర్చుని చెవిలో గుసగుసలాడుతున్నట్లుగా వుంది.

''చెప్పండి. ఎందుకు ఫోన్ చేసారు?'' సాధ్యమైనంత మామూలుగా అడిగాను.

''ఒక విషయం అర్జంటుగా చెప్పాలని...''

''చెప్పండి''

''షమ్మీ''

నా పేరు ఇంత ప్రేమగా ఇంతవరకూ ఎవరూ పిలువలేదు.

''చెప్పండి'' మెల్లగా రెట్టించాను.

''ఐ లవ్ యూ''

నేనిది మాత్రం కలలో కూడా ఊహించలేదు. ఏదో అమ్మాయి కన్పించింది కదాని లైనేస్తున్నాడనుకున్నానే తప్ప ఇలా ఇంత ధైర్యంగా అదీ ఇంత త్వరగా అంటాడనుకోలేదు.

ట్రాజెడి ఏమిటంటే నేనిన్నాళ్లుగా ఎదురుచూసిన ఆ మూడు ముక్కలు ఇలా జోరుగా టీవీ మోగుతున్న రూములో, ఇంటి సభ్యులంతా నిండివున్న రూములో మా నాన్నగారు నా మొహాన్ని గమనిస్తున్న తరుణంలో వింటానని నేను ఊహించలేదు. ఆ క్షణాన ఆ పరిస్థితికి ఎలా ప్రతిస్పందించాలో కూడా అర్థంకాలేదు.

మిడిగుడ్లేసుకుని రిసీవర్ పట్టుకుని కూర్చుండిపోయాను. నా బుర్ర ఎప్పుడో పని చేయడం మానేసింది. నా గుండె చప్పుడు గదిలోని వాళ్లంతా వింటున్నారేమో... ఇందాక అతనన్న మాటలు కూడా విన్నారేమో అన్న వెర్రి అనుమానం కూడా కలిగింది.

## A జోక్స్

### టెస్ట్

సిటీలోని పెద్ద నర్సింగ్ హోమ్‌కి ఓ యువతి వచ్చి ఓ గదిలోకి వెళ్లి అక్కడ వ్యక్తితో- ''ఏమండీ నాకు ఒకటే నడుం నొప్పి, కాస్త చూడండి..'' అంది.

''అలాగా! వచ్చి ఈ టేబిల్ మీద కళ్లు మూసుకుని పడుకోండి..'' అన్నాడతను.

కాసేపటి తర్వాత- ''డాక్టర్.. మీరు టెస్ట్ చేస్తున్నది నా నడుముని కాదు...'' అందా యువతి మత్తుగా.

''ష్.. మాట్లాడకు..నేనూ డాక్టర్ని కాదు'' మెల్లగా చెప్పాడతను.

-గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)

★★

### బాగులేదు

''ఏమండీ! మన వ్యాలి రిక్షా అబ్బాయికి మీ పాంటూ షర్టూ యివ్వమని ఎన్నాళ్లయి చెబుతున్నా యివ్వరేంటి?'' సాధింపుగా అడిగింది భార్య.

''చూడు పంకజం! ఏదో పొరపాటున ఆరోజున నీ చీర కట్టుకున్న పనిమనిషిని నువ్వనుకుని కౌగలించుకున్న దగ్గర్నుంచీ నువ్విలా రిక్షా అతనికి పాంటూ షర్టూ యిమ్మని గొడవ పెట్టడం ఏం బాగులేదు'' తన భయం వెల్లడించాడు భర్త.

-వి.వి. సీతారామదాసు (గుంటూరు)

''షమ్మీ'' అతను అప్పటికి ఎన్నిమార్లు పిలిచాడో! గట్టిగా అనేసరికి తేరుకున్నాను.


''ఏం మాట్లాడవేం?''

''ఏం మాట్లాడను?''

''పక్కన ఎవరో వున్నట్టుంది? నేను రాత్రికి ఫోన్ చేస్తాను'' అనేసి గబుక్కున ఫోన్ పెట్టేసాడతను.

నేను ఓ వెర్రి మొహమేసుకుని చేతిలోని రిసీవర్‌కేసి చూస్తూ కూర్చున్నాను.

''ఏమైంది షర్మిలా?'' డాడీ గొంతు విని గబుక్కున ఫోన్ పెట్టేసాను. చప్పున లేచి నా గదిలోకి వచ్చేసాను.




నాకేమీ అర్థం కావడంలేదు.

మనసులో మాత్రం మహా ఆనందంగా వుంది. నా కోరిక తీరింది. ప్రేమకర్థం తెలుసుకోబోతున్నాను. ప్రేమలో పడ్డాను.

కానీ ఇప్పుడేం చేయాలి? ఇవన్నీ ఎలా హ్యాండిల్ చేయాలి?

రాత్రికి నిజంగా ఫోన్ చేస్తాడా? ఏం మాట్లాడాలి? గోళ్లు సగంవరకు కొరికేసాను. ఫోన్ మోగిన ప్రతిసారీ తెలీకుండా ఉలికిపడుతున్నాను.

అర్ధరాత్రి కావస్తోంది.

ఎక్కడివాళ్లక్కడ పడుకున్నారు. నాకు మాత్రం నిద్ర రావట్లేదు. చెవులు నిక్కబొడుచుకుని ఫోన్ రింగ్ అయ్యే శబ్దం కొరకు ఎదురు చూస్తున్నాను. ఇహ మరి వుండబట్టలేక లేచి ఫోన్‌ని నా గదిలోకి తెచ్చుకున్నాను.

నిజంగా చేస్తాడా?

ఒంటిగంట కావస్తుండగా హఠాత్తుగా ఫోన్ మోగింది. ఒక్క రింగ్‌కే రిసీవర్ ఎత్తాను.

''హలో'' ఎంత మెల్లగా అన్నానంటే నా గొంతు నాకే వినిపించలేదు. మరి అతనికి ఏం విన్పించిందో?

''హలోవ్'' అదే స్టైల్.

''నా కాల్ కోసమేనా ఎదురుచూపు?'' చిన్నగా నవ్వాడు.

నేనూ నవ్వాను.

''అవును''

''అయితే మరి నీవు కూడా నన్ను ప్రేమిస్తున్నట్టేగా?''

''ఏమో?''

''లేకపోతే ఇంతవరకూ నా కాల్ కోసం కాచుకుని కూర్చుంటావా?''

నేను మాట్లాడలేదు.

''ఓహ్ షమ్మీ! నిన్ను చూసిన క్షణం నుంచీ నిన్ను ప్రేమిస్తున్నాను'' హస్కీగా చెబుతున్నాడు.

అతని మాటలకంటే ఆ గొంతులోని మాధుర్యం వింటానికి చాలా బావుంది. అతని గొంతు అల్లుతోన్న మాధుర్యపు వలయంలో నా హృదయం పూర్తిగా చిక్కుకుంది.

అలా మొదలైంది మా ప్రేమ.

రోజూ అర్ధరాత్రి ఫోన్‌మీద ప్రేమ కబుర్లు... ఏవేవో కబుర్లు.

వారం గడిచింది.

నాకు ప్రేమలో పడి యుగాలు గడిచిపోయినట్లుంది.

**ఆమె వేసుకున్న షర్ట్ ముందు బటన్స్ అన్నీ విప్పి ఉన్నాయి. ఒకవైపు వక్షోజాలంతా అనాచ్ఛాదితంగా వుంది. ఒక చేతిలో రిసీవర్ పట్టుకుని మరో చేత్తో వక్షోజాలను కప్పుకుంటూ మత్తుగా చూస్తోంది. స్నేహితులు కావాలా? వేడి వేడి కబుర్లు కావాలా? ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి అని ఇంగ్లీషులో రాసివుంది.**

ప్రేమంటే అర్థం తెలీకపోవడమేంటి? ట్రాష్. ప్రేమంటే ఇదే?

ఆ అర్థాన్ని ఇంత కష్టపడి కనుకొన్నందుకు పొంగిపోయాను.

ఓ రాత్రి ఫోన్‌మీద అతని గొంతు మరింత హస్కీగా అన్పించింది.

''ఏం అదోలా మాట్లాడుతున్నావు?'' అడిగాను.

''చెప్పనా''

''ఊఁ''

''మూడ్లో వున్నాను'' అన్నాడు.

నాకు ఒక్కసారిగా అర్థంకాలేదు.

''అంటే?''

''పిచ్చిమొద్దూ! నీకర్థం కాదులే.''

నాకెందుకో అర్థం తెలుసుకోవాలనిపించలేదు. కొద్ది క్షణాల మౌనం తర్వాత.

''షమ్మీ ఏం వేస్కున్నావ్?'' అని అడిగాడు.

''నైటీ... ఏం?''

''ఏ రంగు?''

''తెలుపు''

''లోపల? నైటీ లోపలేం వేసావ్?''

నాకేం చెప్పాలో తోచలేదు. ఎందుకలా అడుగు తున్నాడు?

''బ్రా వేసావా?''

షాక్‌తో నోట మాట రాలేదు.

''షమ్మీ! ప్లీజ్ అపార్థం చేసుకోకు. మూడ్లో వున్నాను. నీకు మాట్లాడ్డం ఇష్టం లేకపోతే కేవలం ఎస్, నో అని అయినా అను చాలు. ప్లీజ్...ప్లీజ్''

అప్పుడర్థం అయింది మూడ్ అంటే ఏమిటో?

''చెప్పవా? బ్రా వేసావా? ఏ కలర్?''

నాకు అసహ్యం వేసింది. కానీ అతని ఉద్దేశ్యం ఏమిటో, ఏం చెబుదామనుకుం టున్నాడోనన్న ఆసక్తి దాన్ని అధిగమించేసింది.

''వైట్'' అన్నాను.

నిట్టూర్పు వినబడింది.

''షమ్మీ! నా వద్దకు వచ్చేయ్''

అదిరిపోయాను.

''ఇప్పుడా?''

''ఊఁ''

''ఎలా?''

''ఊహల రెక్కలపై వచ్చేయ్. నా బెడ్‌మీద, నా పక్కనే పడుకో ప్లీజ్. వచ్చేయ్...వచ్చేయ్'' అతని గొంతు బతిమాలుతోంది.

''సరే'' ఇంకేం అనాలో తోచలేదు.

''కానీ ఒక చిన్న షరతు.''

''ఏంటి?''

''నైటీ, బ్రా వుండకూడదు''

''ఛీ'' ఠక్కున ఫోన్ పెట్టేసాను.

వెంటనే మళ్లీ మోగింది. ఎక్కువసేపు మోగితే ఇంట్లో ఎవరన్నా లేస్తారని భయం. చచ్చినట్టు తీసాను.

''సిగ్గుపడ్డావా?'' అంటూ సిగ్గులేకుండా నవ్వుతున్నాడు.

''నువ్విలా మాట్లాడకు ప్లీజ్'' అన్నాను.

''ఓకే. కోపగించుకోకు'' అన్నాడు. ఆ తర్వాత మామూలుగా వేరే విషయాలు మాట్లాడాడు.

కానీ అది మొదలు మాత్రమే.

ఆ తర్వాత అతని భాష, మాట తీరు ఘోరంగా దిగజారిపోయింది. మరీ పచ్చిగా మాట్లాడ్డం మొదలుపెట్టాడు. తను చూసిన బ్లూ ఫిల్మ్స్ గురించి, చదివిన బూతు పుస్తకాల గురించి వివరించేవాడు. మనమిలా చేద్దాం, అలా చేద్దాం అని ఊహల్లో తేలిపోయేవాడు.

''నీ నైటీ తీసి నీ గుండెలు నొక్కనా? నీ నడుమును మీటనా? ఆ తర్వాత...'' ఇలా సాగిపోయేదా ప్రేలాపన. అలా మాట్లాడకని నేనంటే-

వయసులో వున్నావు. నీకు ఇలాంటి కోరికలుండవా?'' అంటూ ఎదురు ప్రశ్నించేవాడు.కేవలం ఆ గొంతులోనే నా శరీరాన్నంతా తడిమి ఏదేదో చేసాడు. పైగా ఇలా మాట్లాడ్డంలో తప్పులేదుట.

ముందు ఆ మాటలో కాస్త ఆసక్తి, ఆ తర్వాత ఏం చేయాలో అర్థంకాని అయోమయంలో అతని మాటలు విన్నాను. ఊ కొట్టాను. కానీ నాకా పద్ధతి రుచించలేదు. నన్ను నేను చాలా చీప్ చేసుకుంటున్నాననిపించింది.

ప్రేమికులంతా ఇలాగే మాట్లాడుకుంటారా? అవునని అతను అంటాడు. కన్‌ఫర్మ్ చేసుకోవడానికి నాకికే ప్రేమికులు తెలీదు. నాకేం చేయాలో పాలుపోలేదు. గొప్పేమిటంటే అతని ఫోన్ కాల్స్‌ని నేనెప్పుడూ అవాయిడ్ చేయలేదు. అతని చెత్తవాగుడు నచ్చకపోతే సింపుల్‌గా రిసీవర్ తీసి పక్కన పెట్టేస్తే సరిపోతుందిగా? ఈ బలహీనతే నాకు అర్థం కానిది.

పైగా రాత్రిళ్లు ఫోన్‌ని నా రూమ్‌లోకి తీసుకెళ్లడం ప్రారంభించాను. పైకి మాత్రం అతన్ని పోగొట్టుకోకూడదన్న భయం కారణంగా నేనిలా చేస్తున్నానని నన్ను నేనుమభ్య పెట్టుకున్నా లోపలెక్కడో ఏదో మూల నాకు తెలీకుండా నేనతని వాగుడుని బహుశా ఎంజాయ్ చేస్తున్నానేమో? అదోలాంటి వెర్రి, ఉన్మాదం.

నన్ను నేను కించపరచుకుంటూ అతని మాటలు వింటూ అతనితోపాటు నన్ను కూడా అసహ్యించుకుంటూ...

ఆ బలహీనతని సవ్యంగా వివరించడం నాకు చాతకాదు. కానీ అతను రోజురోజుకీ హద్దు మీరుతున్నాడు.

నన్ను నేను ఏ చిక్కులో ఇరికించుకొంటున్నానో అర్థంకాని అయోమయం.

ఏ పని చేసినా అదే ఆలోచన.

ఎందుకలా మాట్లాడతాడు తను? సెక్స్ పిచ్చా? ఎప్పుడు అదే యావ?

నా ప్రశ్నలన్నిటికీ ఓ రోజు హఠాత్తుగా జవాబు దొరికింది. ఫ్రెండ్ ఇంట్లో ఏదో పుస్తకం తిరగేస్తున్నాను. హఠాత్తుగా ఒక ప్రకటన నన్ను ఆకర్షించింది.

ఫోన్ పట్టుకుని సెక్సీగా, రెచ్చగొడ్తున్న చూపుతో అరమోడ్పు కళ్లతో అరవిచ్చిన పెదాలతో ఒక విదేశీ అమ్మాయి ఫోటో.

ఆమె వేసుకున్న షర్ట్ ముందు బటన్స్ అన్నీ విప్పి ఉన్నాయి. ఒకవైపు వక్షోజాలంతా అనాచ్ఛాదితంగా వుంది. ఒక చేతిలో రిసీవర్ పట్టుకుని మరో చేత్తో వక్షోజాలను కప్పుకుంటూ మత్తుగా చూస్తోంది.

స్నేహితులు కావాలా? వేడి వేడి కబుర్లు కావాలా?

ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి అని ఇంగ్లీషులో రాసివుంది.

ఆకు అర్థంకాక ఆ అడ్వర్‌టైజ్‌మెంట్ అర్థమేంటని మా ఫ్రెండ్‌ని అడిగాను.

''అదా? డబ్బు సంపాదించే మార్గం'' చాలా కూల్‌గా చెప్పింది.

''అంటే?''

''అంటే... ఆ నెంబర్‌కి ఫోన్ చేస్తే డబ్బు ఖర్చవుతుంది. ఫీజ్ అన్నమాట. ఫోన్‌లో అవతల అమ్మాయి ఎలా కావాలంటే అలా మాట్లాడుతుంది. డర్టీ టాక్. అంతే'' అంది.

''అలా ఎందుకు మాట్లాడతారు? దాంతో ఏమవుతుంది?'' నా మనసు ఏదో కీడు శంకిస్తుంటే మెల్లగా అడిగాను.

తను భావపూరితంగా నవ్వింది.

''ఓసి పిచ్చిదానా! కొంతమంది బూతు పుస్తకాలు చదివి ఆనందిస్తారు. కొంత మంది అలాంటి సినిమాలు చూసి ఆనందిస్తారు. ఇంకొంతమంది ఇలా మాట్లాడి ఆనందిస్తారు. అశ్లీలమైన ఫోన్‌కాల్స్ చేసి అశ్లీలంగా మాట్లాడ్డం వాళ్లకో కిక్‌నిస్తుంది. కానీ వాళ్ల మాటలెవరు వింటారు? వినరు. కాబట్టి ఈ ఫోన్ సర్వీసన్నమాట. డబ్బు చెల్లించి అశ్లీలంగా మాట్లాడితే ఆ అమ్మాయి కేవలం తన గొంతుతో వీళ్లని తృప్తి పరుస్తుందన్నమాట. అదోరకమైన వ్యభిచారం. అంతే'' అంటూ చెప్పడం ముగించింది.

ఆమె చెప్పింది విన్నాక నా బుర్ర గిర్రున తిరిగిపోయింది.

ప్రపంచంలో ఇలాంటివి కూడా వుంటాయా? అయితే అతను నాకు ఫోన్ చేసి ప్రేమ పేరుతో డబ్బు ఖర్చు లేకుండా ఇలాంటి చీప్ తృప్తిని పొందుతున్నాడా?

ఎంత అవమానం? అందుకే పర్సనల్‌గా కలవడానికి పెద్దగా ఇంట్రెస్టు చూపంది? వళ్లు మండిపోయింది.

రాత్రి ఫోన్ మోగగానే తీసాను. అతను తిరిగి యధావిధిగా పేలడం మొదలుపెట్టాడు.

''ఇదిగో నువ్విలా మాట్లాడితే నేను మళ్లీ నీతో మాట్లాడను'' ఖచ్చితంగా చెప్పాను.

''ఏం నామీద ప్రేమ తగ్గిపోయిందా?''

''ఇది ప్రేమ కాదు. కామం'' పళ్ళు బిగించి కసిగా అన్నాను.

''కామమా?'' కోపంగా అరిచాడు. ''నేను నిన్ను ఎప్పుడైనా కనీసం ముట్టుకున్నానా? కేవలం కల్పనలోనేగా? దానికి ఇంత ఇదవుతావేం?'' ఇంకా ఏదేదో అంటున్నాడు.

గబుక్కున ఫోన్ డిస్కనెక్ట్ చేసాను.

ఛీ! ఛీ! కేవలం కల్పనలోనేగా? నిజంగా ఏమీ చెయ్యలేదుగా అని ఎంత సింపుల్‌గా చెప్పాడూ?

అంటే శారీరకంగా చేస్తేనే తప్పా?

మనసా వాచా కర్మణా అంటారు. కేవలం కర్మణా శుద్ధంగా వుండి మనసా వాచా వుండకపోతే అది మానసిక వ్యభిచారం కదూ?

అతను తన మాటలతో నన్ను మలినం చేసాడు. తన ఆలోచనలతో నన్ను ఓ వ్యభిచారిని చేసాడు. నా కళ్లకు ప్రేమ అనే గంతలు కట్టి అధఃపాతాళానికి తోసేసాడు.


ఫోన్ మోగుతోంది.

ప్లగ్ ఊడదీసి డ్రాయింగ్ రూములో పెట్టేసి వచ్చేసాను. ఆ తరువాత ఎప్పుడూ మళ్లీ ఫోన్‌ని నా గదిలోకి తీసుకురాలేదు.

ప్రేమంటే? ఏమో మరి!

ఆ సంగతి నేనాలోచించడం మానేసాను.

★



## బుద్ధిమంతుడైన హీరో

మొత్తానికి రాజశేఖర్ బుద్ధిమంతుడైపోయాడండీ! ఈమధ్య అతడు షూటింగ్‌లకి టైమ్‌కి వస్తున్నాడు. దర్శకనిర్మాతల్ని ఇబ్బంది పెట్టడం లేదు. దానికి తగ్గట్టుగా కాస్తో కూస్తో లౌక్యం నేర్చుకున్నాడు. అందుకు ఉదాహరణ ఏమిటంటే -'రామానాయుడు అంకుల్ మంచివాడు' అనడం, 'ఏస్వీ కృష్ణారెడ్డి తెలుగు చిత్ర పరిశ్రమకో వరం' అని పొగడడం-లాంటివి చెప్పుకోవచ్చు. అన్నింటికన్నా ముఖ్యంగా తన భార్య జీవిత కథలు విని కన్‌ఫర్మ్ చేయాలనే క్లాజ్ పెట్టడం లేదిప్పుడు. అలాగే ఆమె షూటింగ్‌లకు హాజరు కాకుండా కట్టడి చేస్తున్నాడు. బహుశా జీవిత కారణంగానూ, తన అతి చేష్టల వలనా జరిగిన నష్టం ఏమిటో ఇప్పటికి అర్థమైనట్టుంది అతడికి. అందువల్లే లౌక్యంతోపాటు, నిర్మాతలకు సహకరించడమూ నేర్చుకున్నాడు. కాబట్టి రాజశేఖర్‌కి ఇక అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయనడంలో అనుమానం లేదు.

-జె.వి.బాబు